# దొడ్ల హేమంత్‌కుమార్ టూర్స్ & ట్రావెల్స్




(ప్రధానకార్యదర్శి : ఆల్ ఇండియా యాత్రా ఆర్గనైజర్స్ & పిలిగ్రిమిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, ఢిల్లీ)

H.O. : Shop No.NB 39, కాళేశ్వరరావుమార్కెట్ (పైభాగంలో) ఓల్డ్ బిల్డింగ్,

వస్త్రలత ఎదురుగా, విజయవాడ-520 001

website : www.dodlastoursandtravels.com

ఫోన్స్ : S.T.D. : 0866 (O) 2422727, 2424145 (R) 2562555

Cell : 94945 31001, 94944 78234 Cell : 94400 30939


జై భగవాన్ శ్రీశ్రీశ్రీ బాబాజీ శుభాశీస్సులతో ....

తీర్థయాత్రల నిర్వహణలో గత 58 సం॥ల నుండి క్రమం తప్పకుండా పారంపర్యంగా లక్షలాది ప్రజల ఆదరాభిమానాలతో దిగ్విజయంగా యాత్రలను కొనసాగిస్తున్న అగ్రశ్రేణి సంస్థ నిర్వహణలో ది. 05-11-2019 నుండి ప్రారంభమై ది. 16-11-2019 వరకు

12 రోజులపాటు జరిగే పుష్కరవాహిని పుష్కరములకు స్పెషల్ యాత్రలు.

16 రోజులు 21 క్షేత్రములు 6500 కి.మీ.

జైపూర్, అజ్మీర్, పుష్కరరాజ్, ఉదయపూర్-ఏకలింగ్‌జీ, శ్రీనాథ్ ద్వారక, క్రాంకోలీ ద్వారక, మౌంటుఅబూ, అంబాజీ శక్తి పీఠం, రాణీ కా వావ్, మొదేరా, ఢాకూర్ ద్వారక, గోమతి ద్వారక, బేట్ ద్వారక, గోపీతలాబ్, నాగనాథ్ (జ్యోతిర్లింగము) వీరావల్, పోరుబందరు, సోమనాథ్ (ప్రథమజ్యోతిర్లింగము), కొలియాక్ (నిష్కలంక మహదేవ్), అహ్మదాబాద్, అక్షరథామ్‌లతో ...

## పంచద్వారకలు - పుష్కరరాజ్ పుష్కర యాత్ర




విజయవాడ నుండి 3వ తరగతి ఏ.సి. రైలునందు (పూర్తిబెర్తు), 2x2 పుష్ బ్యాక్ ఏ.సి. డీలక్స్ బస్సు పోను, రాను ఛార్జీలు, ఉదయం పూట కాఫీ, టిఫిన్, రెండు పూటలా శాకాహార భోజనం, ఇద్దరకు ఒక రూమ్ సౌకర్యంతో సహా టిక్కెట్టు 1కి రూ.32,009/-లు మాత్రమే. వెంటనే టిక్కెట్టు 1కి. రూ.10,005/-లు ప్రతి ఒక్కరు రైలుటిక్కెట్టు నిమిత్తం 4 నెలల ముందుగా అడ్వాన్సుకట్టి తమ టిక్కెట్టు రిజర్వుచేసుకొన కోర్తాం.










1రో॥ **జైపూర్** రాజస్థాన్ రాజధాని, రాజపుత్ర వీరుల ప్రతాపానికి ప్రతీకగా నిలిచిన నగరం. సవాయ్ మాన్‌సింగ్, జయ్‌సింగ్‌లచే నిర్మించబడిన పింక్‌సిటీ, హవామహల్, అంబరుకోట, సిటీ ప్యాలెస్, జంతర్ మంతర్, గోవింద్ టెంపుల్ చూచుట.

1రో॥ **అజ్మీర్** ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ఖాజా-మొయిద్దీన్-ఛిష్టీ దర్గాను దర్శించుట.

**పుష్కరరాజ్** పుష్కరిణి స్నానం, భారతదేశంలోని ఏకైక బ్రహ్మదేవుని ఆలయ దర్శనం, గజేంద్ర మోక్షం జరిగిన ప్రదేశం. పుష్కరిణిలో పుష్కర స్నానాలు, పితృదేవతలకు పిండప్రదానాలు నిర్వర్తించుట.

1రో॥ **శ్రీనాథ్‌ద్వారక** శ్రీపాద వల్లభాచార్యులవారికుమారుడు ద్వారా గోవర్ధనగిరి నుండి విచ్చేసినటువంటి ద్వారకానాధుని దర్శనం, నేతిబావి, బంగారు వెండి తిరగళ్ళు, మీరాబాయి మందిరం మొ॥ చూచుట.

**క్రాంకోలీద్వారక** గోమతి సరస్సులో స్నానం శ్రీపాద వల్లభాచార్యుల వారి కుమారుడు ద్వారా గోవర్ధనగిరి నుండి విచ్చేసినటువంటి శ్రీ ద్వారకానాధుని దర్శనం.

1రో॥ **ఉదయపూర్** లేక్‌సిటీ ఇన్ ఇండియా. జగదీశ్వర్ టెంపుల్, సిటీ ప్యాలెస్, మేవాడ్ మహారాణా ప్రతాప్ మెమోరియల్‌హాల్, ఫతేసాగర్‌లేక్ మొ॥ చూచుట.










1రో॥ **మౌంట్‌ఆబూ** 10వ శతాబ్దంలో 32 కోట్ల 53 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన జైనమందిర సముదాయములు బ్రహ్మకుమారి సమాజం యొక్క మూలస్థానం. హాలు మధ్యలో ఏవిధమైన స్తంభాలు లేకుండా 5000 నుండి 25000 వరకు సమావేశం జరుపుకొనే హాలు.

**అంబాజీ శక్తిపీఠం** అంబాజీ మాత 51వ శక్తిపీఠాలలో అత్యంత మహాత్మ్యము కలిగినటువంటిది. ఇది రాజస్థాన్, గుజరాత్ సరిహద్దులలో ఉన్నది. పాలరాతితో మరియు బంగారు గోపురాలతో నిర్మితమైనది. అమ్మవారికి ఇక్కడ ఏవిధమైనటువంటి రూపము కానరాదు. యంత్రరూపంలో కొలుస్తారు.

1రో॥ **సిద్ధపూర్** సరస్వతినదీ పరీవాహక ప్రాంతము. 5000 సంవత్సరాలకు పూర్వం సరస్వతీ నది ప్రవహించిన పరమపవిత్రమైన ప్రదేశం. మాతృగయు, తల్లికి మాత్రమే పిండప్రదానములు గావించి స్వర్గప్రాప్తి కల్గించే ప్రదేశం.

**ఊంజా** గుజరాత్ లోని అత్యధికులైనటువంటి పటేల్‌దార్ల కులదైవము 'ఒమియా' మాతా. జీలకర్ర ఎగుమతి ప్రఖ్యాతి గాంచిన ప్రదేశం.

1రో॥ **మొదేరా** ప్రాముఖ్యగల సూర్యదేవాలయాలలో ఒకటి. దీనిని సోలంకి రాజైన రెండవ భీమదేవ్ 11వ శతాబ్దములో రాతితో నిర్మించాడు. ఈ నిర్మాణములో సున్నముగానీ, వేరే ఏ ఇతర పదార్థములు వాడకుండా రాతిలో రాతిని అమర్చి అద్భుతమైన శిల్పాలతో నిర్మాణము గావించారు.

**రాణి కా వావ్** గుజరాత్‌లోని పఠాన్ పట్టణంలోగల చారిత్రాత్మక ఏడు భూగర్భ అంతస్థుల బావిని 11వ శతాబ్దంలో సిద్ధార్థజైసింగ్ నిర్మించాడు. భూగర్భ జలాలను వాడుకోవడానికి ఆ కాలంలోనే అత్యద్భుత సాంకేతికతతో పాటుగా శిల్ప కళాత్మకు నిదర్శనంగా నిలచినదని యునెస్కో వారు గుర్తించారు. కొత్తగా భారత ప్రభుత్వం 100 రూ॥ నోటుమీద రాణికావావ్‌ను ముద్రించడం జరిగింది.







1రో॥ ధాకూరుద్వారక (తులాభారం ద్వారక) మణుగుల బంగారంతో సైతం తూగని శ్రీకృష్ణ పరమాత్మ రుక్మిణిదేవి తన పాతివ్రత్య మహాత్యంచే తులసీ దళంతో తూచిన ప్రదేశం.

1రో॥ గోమతి ద్వారక భారతదేశానికి పశ్చిమదిక్కున వెలసిన ... చారుధామ్‌లలో ప్రఖ్యాతి గాంచినది ద్వారకా నగరం. శ్రీకృష్ణుని రాజధాని. గోమతి నదీ స్నానము. గోమతి నది ఒడ్డున శ్రీకృష్ణుని మునిమనుమడు అనిరుధుడు విశ్వకర్మచే 5000 సం॥లకు పూర్వం నిర్మింపజేసిన ద్వారకాధీశుని మందిరం. రుక్మిణీ కళ్యాణము జరిగిన చోటు. రుక్మిణి అమ్మవారి దేవాలయ దర్శనం.

నాగనాధ్ దారుకావనంలో వేంచేసియున్న శ్రీ నాగేశ్వర స్వామి 8వ జ్యోతిర్లింగ దర్శనం.

1రో॥ బేట్ ద్వారక ఇచ్చటనే తన బాల్యమిత్రుడగు కుచేలునికి వరమొసంగి కుబేరుని చేసెనని ప్రతీతి. జరాసంధుని చేత సముద్రంలో ముంచబడిన ద్వారక, సముద్రంపైన స్టీములాంచిలో ప్రయాణించి శ్రీ కృష్ణ పరమాత్మను దర్శించుట.

గోపీతాలాబ్ తాలాబ్ అనగా చెరువు. యిందులోనే శ్రీ కృష్ణ పరమాత్మ గోపికలతో రాచక్రీడలు జరిపినట్లు వినికిడి.

1రో॥ సోమనాధ్ సౌరాష్ట్రదేశమునందుగల ద్వాదశ జ్యోతిర్లింగాలలోని ప్రథమ జ్యోతిర్లింగము. చంద్రుడు శాపవిమోచననంకు శివుని పూజించిన ప్రదేశం. శ్రీ సోమనాధేశ్వరుని దర్శనం.

వీరావల్ శ్రీకృష్ణపరమాత్మ బోయవానిబాణంకుగురై 'దేహోస్వర్గ' తనువుచాలించిన ప్రదేశం.

పోరుబందరు జాతిపిత మహాత్మాగాంధీజీ జన్మించిన గృహమును దర్శించుట.

సుధామపురి కుచేలుడు నివశించినటువంటి ప్రదేశం. సుధాముని దేవాలయం దర్శించుట.

1రో॥ కొలియాక్ (నిష్కలంక మహాదేవ్) మహాభారత సంగ్రామంలో పాండవులు బంధుమిత్రులను చంపినటువంటి కళంకంనుండి విముక్తిని పొందుటకై శ్రీకృష్ణుని కోరగా ... పాండవులకు నల్లని ఆవును మరియు వస్త్రాన్ని ఇచ్చి అవి ఎక్కడ తెల్లగా మారునో ఆ ప్రదేశంలో మహాదేవుని పూజించమని తెలియ చేశాడు. పశ్చిమ సముద్రతీరంలో ఆవు, వస్త్రం శ్వేతవర్ణంలో మారగా పంచపాడవులు మహదేవుని అమావాస్యలో పూజించారు. మహాదేవుడు 5 శివలింగరూపాలలో దర్శనమిచ్చాడు. వీటిని చూడటానికి 1.5 కి.మీ. దూరం సముద్రంలోనికి నడచి వెళ్ళవలసి ఉంటుంది.

1రో॥ అహ్మదాబాద్ గాంధీజీ సబర్మతి ఆశ్రమం, ఇస్కాన్ టెంపుల్, వైష్ణవి దేవిమందిరం, బాలాజి మందిరం, స్వామినారాయణ టెంపుల్ (అక్షరధామ్) చూచుట.


















**9 రోజులు** **7 క్షేత్రములు** **5500 కి.మీ.**

**ఢిల్లీ, జైపూర్, అజ్మీర్, పుష్కర్, జోధ్‌పూర్, జైసల్మేర్, బికనీర్ లతో**

# రాజస్థాన్ - పుష్కరరాజ్ పుష్కర యాత్ర

విజయవాడ నుండి 3వ తరగతి AC. రైలునందు (పూర్తిబెర్తు), 2x2 పుష్ బ్యాక్ AC. డీలక్స్‌బస్సు పోను, రాను ఛార్జీలు, ఉదయం పూట కాఫీ, టిఫిన్, రెండు పూటలా శాకాహార భోజనం. ఇద్దరకు ఒక రూమ్ సౌకర్యంతో సహా టిక్కెట్టు 1కి **రూ.21,996/-లు.** మాత్రమే. వెంటనే టిక్కెట్టు 1కి. **రూ.10,000/-లు.** ప్రతి ఒక్కరు రైలుటిక్కెట్టు నిమిత్తం 4 నెలల ముందుగా అడ్వాన్సుకట్టి తమ టిక్కెట్టు రిజర్వుచేసుకొన కోర్తాం.

1రో॥ **జోధ్‌పూర్** రాజస్థాన్‌లోని రెండవ అతి పెద్దనగరం. జోద్‌పూర్‌ని బ్లూ సిటీగా కూడా పిలుస్తారు. మొహ్రాన్గడ్ ఫోర్ట్, ఉమైద్‌భవన్ ప్యాలస్ మ్యూజియం సందర్శించుట.

2రో॥ **జైసల్మేర్** నుగోల్డెన్ సిటీగా పిలుస్తారు. నగరం థార్‌ఎడారి నడిబొడ్డున ఉన్నది. భారతదేశంలో అత్యంత పొడిప్రాంతాలలో ఒకటి. కోటగోడలలో 1000 మందికి పైగా జీవనం సాగిస్తున్న జైసల్మేర్ కోటను సందర్శించడం. భారతదేశంలో ఇలాంటి కోట వేరొకటి లేదు. తదుపరి జైసల్మేర్ అంతటా విస్తరించిన హవేలీల సందర్శన. సాయంత్రం ఇసుక దిబ్బలపైనుండి సూర్యాస్తమయాన్ని వీక్షించుట.

1రో॥ **బికనీర్** రాజస్థాన్‌లోని నాల్గవ అతిపెద్ద నగరం. ఈ నగరం జునాగఢ్ కోటకు ప్రసిద్ధి చెందినది. ఆ కోటలోపల లక్ష్మీనివాస్ ప్యాలస్ ... అలాగే మరికొన్ని ఆలయాలున్నాయి. బికనీర్ స్వీట్లు, నాంకీస్‌లకు ప్రసిద్ధి. రాజస్థాన్‌లోని అన్ని ప్రధాన కోటలు కొండలపై ఉంటాయి. కానీ ఈ కోట ఎడారి మైదానంలో ఉంటుంది. కోటను సందర్శించిన తర్వాత ఒంటెల జాతీయ పరిశోధన కేంద్రాన్ని సందర్శించుట.







